News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :149 | ఖమ్మం | మంగళవారం, జూలై 7, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## పివోకేలో మళ్లీ నిరసనలు

- రోడ్డుపైకి వచ్చిన నిరసనకారులు
- పాక్ దళాల కాల్పుల్లో మరొకరు మృతి
- భారత్ సాయం కొందరి అభ్యర్థన



పాకిస్థాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పాక్ ఆక్రమిత కశ్మీర్ లో నిరసనలు రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతున్నాయి. తాజా కాల్పుల్లో ఒకరు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఆందోళన కారులను అణిచివేసేందుకు పాక్ కఠినంగా వ్యవహరిస్తోంది. తమ డిమాండ్లను నెరవేర్చకపోతే.. జులై 9న ఫైనల్ యాక్షన్‌ను ప్రారంభిస్తామని జమ్మూకశ్మీర్ జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ పాక్ సర్కారుకు అల్టిమేటం ఇచ్చింది. తమ నిరసనల్లో భాగం కావాలని పీఓకే ప్రజలు, ప్రవాస కశ్మీరీలకు పిలుపునిచ్చింది. ఆ రోజున పీఓకేలో పర్యటించాలని ఇస్లామిక్ కోఆపరేషన్ ఆర్గనైజేషన్, ఐరాస ప్రతినిధులు, అంతర్జాతీయ మీడియా, మానవహక్కుల సంఘాలను ఆహ్వానించింది. ఆ డెడ్‌లైన్ గడువు వరకు క్షమశిక్షణతో

వివరాలు 2లో..

### పర్యాటక ప్రాంతాల

## అభివృద్ధికి పెద్దపీట

- తారామతి బారాదరి, దుర్గం చెరువుల అభివృద్ధి
- మంజీరా, దిల్‌కుషా గెస్ట్ హౌస్‌ల ఆధునికీకరణ
- ఎకో టూరిజం పార్కుల అభివృద్ధికి చర్యలు
- పర్యాటకంపై సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు



తారామతి బారాదరి, దుర్గం చెరువులను పూర్తిస్థాయి పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పర్యాటక కేంద్రాలను గుర్తించి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధికి అసవరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో పర్యాటకశాఖపై సీఎం నమీక్ష నిర్వహించారు. మంజీరా, దిల్‌కుషా గెస్ట్ హౌస్‌లను ఆధునికీకరించాలని.. టూరిజం హబ్ డెవలప్‌మెంట్ పథకం కింద వికారాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్నారు. అక్కడ వీరభద్ర స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయడంతో పాటు యాదగిరిగుట్ట తరహాలో కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. క్యూర్ పరిధిలోని అటవీశాఖ భూములను ఎకో టూరిజంగా అభివృద్ధి చేయాలన్నారు.గుర్రంగూడ ఎకో పార్కు తరహాలో నగరంలో మరిన్ని పార్కులను తీర్చిదిద్దాలని సూచించారు. ఫ్యూచర్ సిటీలోని అటవీ భూములను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయాలి. అర్బన్ ఫారెస్ట్ ప్రాజెక్టుల కోసం ప్రత్యేకాధికారులను

వివరాలు 2లో..



## పాత ఫర్నీచర్ సేకరణకు జీహెచ్‌ఎంసీ నిర్ణయం

కాల్వలు, రోడ్లపై పడేయకుండా చర్యలు

భాగ్యనగర వాసులకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అదిరిపోయే శుభవార్త చెప్పింది. ఇంట్లో పనికిరాని పాత పరుపులు,

వివరాలు 2లో..

### జూన్ 2028 నాటికి ఎస్‌ఎల్‌బీసీ

## టన్నెల్ పూర్తి

- కార్మికుల భద్రతకు ఎలాంటి రాజీ లేదు
- ప్రాజెక్టు పూర్తితో 4.01 లక్షల ఎకరాలకు సాగునీరు
- ఎ÷-లోరైడ్ బాధిత గ్రామాలకు తాగునీటి భరోసా
- టన్నెల్, రిజర్వాయర్లు, కాలువల పనులు సమాంతరంగా పూర్తి
- మూడింతలు పెంచిన సిబ్బంది... పనులు వేగవంతం
- రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



దక్షిణ తెలంగాణ రైతుల దశాబ్దాల కల అయిన ఎలిమినేటి మాధవరెడ్డి శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్టును జూన్ ?2028 నాటికి తప్పకుండా పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అదే సమయంలో టన్నెల్ పనుల్లో పాల్గొంటున్న కార్మికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని ఆయన తేల్చిచెప్పారు. ÷రిళిమవారం రోజున డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సచివాలయంలో ఎస్‌ఎల్‌బీసీ ప్రాజెక్టుపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన మంత్రి, ఈ ప్రాజెక్టు కేవలం ఇంజినీరింగ్ నిర్మాణం మాత్రమే కాదని, దక్షిణ తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షకు రూపం ఇవ్వడమేనని పేర్కొన్నారు. ప్రభుత్వం అవసరమైన నిధులు, భూసేకరణ, సాంకేతిక

వివరాలు 2లో..

## డీఎస్పీ భీమ్‌రెడ్డిని అరెస్ట్ చేసిన ఏసీబీ

ఆదాయానికి మించిన ఆస్తుల కేసు



ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలతో నమోదైన కేసులో డీఎస్పీ భీమ్‌రెడ్డిని ఏసీబీ అధికారులు సోమవారం అరెస్ట్ చేశారు. ఇటీవల నిర్వహించిన సోదాల్లో భారీ మొత్తంలో ఆస్తులు బయటపడటంతో ఆయనపై ఏసీబీ అధికారులు చర్యలు వేగవంతం చేశారు.

ఐదు రోజుల క్రితం ఏసీబీ అధికారులు భీమ్‌రెడ్డితో పాటు ఆయన బంధువులకు సంబంధించిన నివాసాలు, ఇతర ప్రాంతాల్లో విస్తృత సోదాలు నిర్వహించాచిన విషయం తెలిసిందే. తెలంగాణలోని మొత్తం 16 ప్రాంతాల్లో ఏకకాలంలో చేపట్టిన ఈ దాడుల్లో పలు విలువైన ఆస్తులు, పత్రాలను ఏసీబీ అధికారులు

వివరాలు 2లో..



## కాళేశ్వరంపై పాపం కడుక్కోండి

- అసెంబ్లీకి వచ్చి నిజాలు చెప్పండి
- లక్ష కోట్లు ఎలా,ఎందుకు ఖర్చు పెట్టారో చెప్పాలి
- పేదలకు ఎందుకు ఇళ్లు నిర్మించలేదో చెప్పండి
- కేసీఆర్‌కు సవాల్ చేసిన మంత్రి పొంగులేటి

గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడానికి లక్షల కోట్ల రూపాయల నిధులు వెచ్చిందని కానీ, పేదవాడికి ఒక సొంత ఇల్లు కట్టించి ఇవ్వడానికి మాత్రం వారికి మనసు రాలేదని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టింది వాళ్లే, దాన్ని ఓపెన్ చేసింది

వివరాలు 2లో..

### ఆరు రోజుల పాటు ప్రధాని

## విదేశీ పర్యటన

ఇండోనేషియాకు చేరుకున్న ప్రధాని మోడీ

గగనతలంలో యుద్ధవిమానాల ఎస్కార్ట్

ఘనంగా స్వాగతం పలికిన ఇండోనేసియా అధ్యక్షుడు




ప్రధాని నరేంద్రమోదీ ఇండోనేసియా పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయనకు అరుదైన గౌరవం లభించింది. మోదీని ఆ దేశం ప్రత్యేకంగా స్వాగతించింది. ఆయన ప్రయాణిస్తున్న విమానం జకార్తా గగతనలంలోకి ప్రవేశించగానే.. ఆ దేశ వైమానిక దళానికి చెందిన యుద్ధ విమానాలు ఎస్కార్ట్‌గా వచ్చాయి. ప్రధాని మోదీ విమానాశ్రయానికి చేరుకోగానే ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో స్వాగతం పలికారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ సోషల్ మీడియాలో పంచుకున్నారు. తాను జకార్తా చేరుకున్నానని.. ప్రబోవో సుబియాంతో స్వాగతం పలికిన తీరు తనను ఎంతగానో కదిలించిందని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో ఇరు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని మరింత పెంచే లక్ష్యంతో ముందుకు

వివరాలు 2లో..

## కోట్లలో ఆస్తులు!?

- బినామీల పేర్లపై భారీగా ఆస్తులు!
- సోదాల్లో రూ.200 కోట్లు బట్టబయలు
- రూ.1000 కోట్లు ఉండొచ్చని అంచనా!?
- డీఎస్పీ భీమ్ రెడ్డి కేసులో వెలుగులోకి



తెలంగాణలో ఏసీబీ అధికారులు నిర్వహించిన సోదాల్లో హైదరాబాద్‌లోని పోలీస్ కంప్యూటర్ సర్వీసెస్ లో పని చేస్తున్న డెప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సంకిరెడ్డి భీమ్‌రెడ్డి అక్రమ ఆస్తుల కేసు తీవ్ర రూపం దాల్చింది. జులై 2న ఏసీబీ అధికారులు భీమ్‌రెడ్డి నివాసం సహా 15-16 స్థలాల్లో ఏకకాల సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో సుమారు రూ.200 కోట్ల విలువైన బినామీ ఆస్తులు బయట పడ్డాయి. మార్కెట్ వాల్యూ ప్రకారం ఇది ఇంకా ఎక్కువగా ఉండవచ్చనీ.. రూ.1000 కోట్ల దాకా ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. భీమ్‌రెడ్డి ఆదాయానికి మించి ఆస్తులు సమకూర్చుకున్నారనే ఆరోపణలతో ఏసీబీ కేసు నమోదు చేసింది.

తెలంగాణలో ఏసీబీ అధికారులు నిర్వహించిన సోదాల్లో హైదరాబాద్‌లోని పోలీస్ కంప్యూటర్ సర్వీసెస్ లో పని చేస్తున్న డెప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సంకిరెడ్డి భీమ్‌రెడ్డి అక్రమ ఆస్తుల కేసు తీవ్ర రూపం దాల్చింది. జులై 2న ఏసీబీ అధికారులు భీమ్‌రెడ్డి నివాసం సహా 15-16 స్థలాల్లో ఏకకాల సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో సుమారు రూ.200 కోట్ల విలువైన బినామీ ఆస్తులు బయటపడ్డాయి. మార్కెట్ వాల్యూ ప్రకారం ఇది ఇంకా ఎక్కువగా ఉండవచ్చనీ.. రూ.1000 కోట్ల దాకా ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. భీమ్‌రెడ్డి ఆదాయానికి మించి ఆస్తులు సమకూర్చుకున్నారనే ఆరోపణలతో ఏసీబీ కేసు నమోదు చేసింది. సోదాల సమయంలో ఆయన నివాసం నుంచి రూ.3.6 లక్షల నగదు, బినామీదారు ఇంటి నుంచి రూ.40 లక్షల నగదు, సుమారు 2 కేజీల బంగారు ఆభరణాలు, 20 కేజీల వెండి వస్తువులు, బ్యాంక్ బ్యాలెన్స్‌లు సుమారు రూ.19.91 లక్షలు వసూలు చేశారు. అంతేకాకుండా 23 విదేశీ మద్యం బాటిళ్లు కూడా లభ్యమయ్యాయి, దీనిపై ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌కు సూచించారని


వివరాలు 2లో..

## అణగారిన వర్గాల అభ్యున్నతికి బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి:**స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ పరిరక్షకుడు, అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహానేత బాబు జగ్జీవన్ రామ్ సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.
బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళు లర్పించిన ఎమ్మెల్యే, దేశ నిర్మాణంలో ఆయన పోషించిన పాత్రను స్మరించుకున్నారు. సామాజిక సమానత్వం, ప్రజాసేవ, న్యాయం అనే విలువలను ఆచరణలో పెట్టి ప్రజలకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు.కేంద్ర మంత్రిగా పలు కీలక శాఖల్లో సమర్థవంతంగా పనిచేస్తూ దేశ అభివృద్ధికి విశేష సేవలందించారని, ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు.
నేటి తరం బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి పిలుపునిచ్చారు.

## వనపర్తి జిల్లా మాజీ మంత్రి సింగిరెడ్డి జగ్జీవన్ రామ్‌కు నివాళి




**సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి:**వనపర్తి, 2026: అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాన్ని అంకితం చేసి, దేశ నిర్మాణంలో విశేష సేవలందించిన మహోన్నత నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా వనపర్తి జిల్లాకు చెందిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు.
సామాజిక న్యాయం, సమానత్వం కోసం జగ్జీవన్ రామ్ చేసిన కృషి చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని మాజీ మంత్రి పేర్కొన్నారు.

## రోడ్డు రూలర్ తో 121 మోడీఫైడ్ సైలెన్సర్ల తొక్కింపు.

- పట్టణంలో మోడీఫైడ్ సైలెన్సర్లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహణ.
- చిన్నపిల్లలకు, మహిళలకు, పెద్ద మనుషులకు, హాస్పిటల్ పరిసరాలలో ఇబ్బందులు కలగకుండా చర్యలు.
- అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను వాహనాలకు బిగించకూడదని ప్రజలకు విజ్ఞప్తి.
- మాడిఫైడ్ సైలెన్సర్లు కనిపించిన, అనధికారికంగా పోలీస్ సైరన్ వినియోగించిన జిల్లా పోలీసులకు సమాచారం అందించాలి.
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.



**సీకే న్యూస్ ప్రతినిధి,** ఆదిలాబాద్ పట్టణంలో యువత తమ వాహనాలకు మోడిఫైడ్ సైలెన్సర్లను, అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను బిగించి చిన్నపిల్లలకు, మహిళలకు, వృద్ధులకు ఆసుపత్రి పరిసరాలలో ఇబ్బందులు కలిగించే తరుణంలో జిల్లా పోలీసు యంత్రాంగం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు నెల రోజులుగా పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా పట్టణంలో 121 మోడీఫైడ్ సైలెన్సర్లను గుర్తించి వాటిని వాహనాల నుండి తొలగించి కంపెనీ నుండి కేటాయించబడిన సైలెన్సర్లను మాత్రమే బిగించి వాహనదారులకు విడిచిపెట్టడం జరిగింది. ఇలా సేకరించిన 121 మోడిఫైడ్ సైలెన్సర్లను సోమవారం స్థానిక కలెక్టర్ చౌరస్తా నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారి సమక్షంలో రోడ్డు రోలర్ తో తొక్కించడం జరిగింది. సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ యువత ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా మోడిఫైడ్ సైలెన్సర్లను బిగించకూడదని సూచించారు. ఇకనుండి జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించబడుతుందని, మాడిఫైడ్ సైలెన్సర్లను బిగించిన, పటాకా సౌండ్స్ వచ్చేలా ఏర్పాటు చేసిన సైలెన్సర్లను వారి వాహనాల నుండి తొలగించి వారిపై కేసుల నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ కింద వారిపై కేసులు నమోదు చేయబడతాయని తెలిపారు. స్థానిక మెకానిక్ లకు తెలియజేస్తూ ఎవరైనా మోడిఫైడ్ సైలెన్సర్లను బిగించమని విజ్ఞప్తి చేస్తే బిగించకుండా ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా నిబంధనల అతిక్రమించి పోలీస్ సైరన్ ను అనధికారికంగా వినియోగిస్తున్న వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మాడిఫైడ్ సైలెన్సర్లపై లేదా పోలీస్ సైరన్ ను వినియోగిస్తున్న వారి ఫోటోను తీసి ఆ సమాచారాన్ని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ 8712659922 నెంబర్ కు తెలియజేయాలని అన్నారు.
ఈ స్పెషల్ డ్రైవ్ ఇప్పటివరకు పట్టణంలో స్థానిక ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రణయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, ప్రణయ్ కుమార్, ఎస్ఐలు దేవేందర్, ప్రణయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీమతి కొండా సురేఖ ని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్

- శైలజా రామయ్యర్ కు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సురేఖ
- శైలజా రామయ్యర్ పర్యవేక్షణలో అటవీ, పర్యావరణ శాఖలు బాగా రాణించాలని ఆకాంక్షించిన మంత్రి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయాల మేరకు పర్యావరణ, అటవీశాఖలు మరింతగా రాణించేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని నిర్దేశం
- అటవీ, పర్యావరణ శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న కార్యక్రమాలపై మంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీ మధ్య సంక్షిప్తంగా చర్చ



**సి కె న్యూస్ ప్రతినిధి:**పర్యావరణ, అటవీశాఖల ప్రిన్సిపల్ సెక్రటరీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన శైలజా రామయ్యర్ అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ని జూబ్లిహిల్స్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ శైలజా రామయ్యర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. శైలజా రామయ్యర్ నేతృత్వంలో అటవీ,పర్యావరణ శాఖలు మరింత ప్రభావవంతంగా పనిచేసి, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆశయాలమేరకు రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ, వన మహోత్సవం, వన్యప్రాణులు, జీవవైవిధ్య పరిరక్షణ, అడవుల్లో అగ్నిప్రమాదాల నివారణ, అడవుల సంరక్షణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం తదితర కార్యక్రమాలను సమర్థవంతంగా చేపట్టేలా కార్యాచరణను అమలు చేయాలని మంత్రి సురేఖ శైలజా రామయ్యర్ కు దిశానిర్దేశం చేశారు. అటవీ, పర్యావరణ శాఖల బలోపేతం దిశగా ప్రణాళికాబద్దంగా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.
ఈ సందర్భంగా అటవీ, పర్యావరణ శాఖలకు సంబంధించిన పలు అంశాల పై మంత్రి కొండా సురేఖ, ముఖ్య కార్యదర్శి శైలజా రామయర్య మధ్య సంక్షిప్తంగా చర్చ జరిగింది.

**సీకే న్యూస్ ప్రతినిధి,** ఈరోజు గుడిహత్నూర్ మండల కేంద్రంలోని శివ కళ్యాణ మండపంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారత జనసంఘ్ వ్యవస్థాపకులు, గొప్ప జాతీయవాది, విద్యావేత్త, దేశ సమైక్యత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదిలాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్ మాట్లాడుతూ, డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ దేశభక్తికి, జాతీయ సమైక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. దేశం కోసం ఆయన చేసిన త్యాగాలు, చూపిన మార్గం ప్రతి భారతీయుడికి ఆదర్శమని అన్నారు. దేశ సమగ్రత, జాతీయవాద భావజాలం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రతి బీజేపీ కార్యకర్త డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, దేశాభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.
ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కేంద్రే శివాజీ, జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి చాటే సంబాజీ, బోదుగే జగన్, మాజీ ఎంపీపీ భరత్, మాజీ ఎంపిటిసి జాలీం, మాజీ ఉపసర్పంచ్ రమేష్ జాదవ్, బీజేపీ జిల్లా, మండల, మోర్చా నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## కొత్త పంచాయతీ భవనం సిద్ధం... ప్రారంభం మాత్రం శూన్యం!

- తొమ్మిదేళ్లుగా అంగన్వాడి భవనంలోనే గ్రామపంచాయతీ కార్యకలాపాలు
- ఏడాది క్రితమే సిద్ధమైన నూతన పంచాయతీ భవనం...



**సీకే న్యూస్ ప్రతినిధి, ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జులై 06 2026:** ఏన్కూరు మండలంలోని మేడిపల్లి గ్రామపంచాయతీలో నూతన పంచాయతీ కార్యాలయ భవనం నిర్మాణం పూర్తై సంవత్సరం దాటినా ఇప్పటికీ ప్రజలకు అందుబాటులోకి రాకపోవడంతో గ్రామస్థులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు గత తొమ్మిది సంవత్సరాలుగా గ్రామపంచాయతీ కార్యాలయ కార్యకలాపాలు పాత అంగన్వాడి భవనంలోనే కొనసాగుతున్నాయి.
ప్రస్తుతం కార్యాలయంగా వినియోగిస్తున్న అంగన్వాడి భవనం శిథిలావస్థకు చేరుకుందని స్థానికులు చెబుతున్నారు. భవనం పైకప్పు నుంచి పెచ్చులు రాలుతున్న నేపథ్యంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, వివిధ పనుల కోసం వచ్చే గ్రామ ప్రజల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది. వర్షాకాలంలో పరిస్థితి మరింత క్లిష్టంగా మారే అవకాశం ఉందని గ్రామస్థులు పేర్కొంటున్నారు.
గ్రామ ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందించాలనే ఉద్దేశంతో నిర్మించిన నూతన పంచాయతీ కార్యాలయ భవనం సిద్ధంగా ఉన్నప్పటికీ ఇంకా ప్రారంభం కాకపోవడంతో ప్రజలు త్వరితగతిన ప్రారంభించాలని కోరుతున్నారు. కొత్త భవనంలోకి కార్యాలయం మారితే ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణంలో సేవలు అందే అవకాశం ఉంటుందని వారు అభిప్రాయపడుతున్నారు.
ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి, కొత్త పంచాయతీ కార్యాలయాన్ని త్వరలోనే ప్రారంభించి అన్ని పరిపాలనా కార్యకలాపాలను అక్కడికి తరలించేలా చర్యలు చేపట్టాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే ప్రస్తుతం ఉపయోగిస్తున్న పాత భవనం పరిస్థితిని కూడా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## పోడు భూముల సమస్యలపై మైనార్టీ మంత్రి వర్యులు అజారుద్దీన్ ను కలిసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

- ఇచ్చొడ షాదీఖాన మంజూరు చేయాలి
- పోడు భూముల సమస్యలు పరిష్కరించాలి
- ఖబరస్తాన్, ఈద్గాలకు కాంపౌండ్ వాల్ లు మంజూరు చేయాలి

**సీకే న్యూస్ ప్రతినిధి,** ఇచ్చొడ, గుడిహత్నూర్ మండలంలోని కేషవపట్నం, బాబ్జిపేట్, గుండాల, లింగాపూర్, జోగిపేట్, ప్రజలు ఎదుర్కొంటున్న పోడు భూముల సమస్యల పరిష్కారం కొరకు సోమవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వినతిపత్రంలో పేర్కొన్న సమస్యలు నియోజకవర్గంలోని పోడు సాగుదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే, అర్హులైన రైతులకు అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కులు కల్పించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.
అలాగే మైనార్టీ వర్గాలకు సంబంధించిన ఖబరస్తాన్, ఈద్గాలకు కాంపౌండ్ వాళ్ళు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా ఇచ్చొడ మండల కేంద్రంలో షాదీఖాన ఏర్పాటు కొరకు ప్రభుత్వం వద్ద ప్రతిపాదన పెట్టడం జరిగిందని దాన్ని కూడా అధికారిక మంజూరు చేయాలని కోరారు.
మంత్రి అజారుద్దీన్ గారు ఎమ్మెల్యే వినతిపై సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులతో సమీక్షించి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో కేషవపట్నం సర్పంచ్ అల్తాఫ్, సదర్ ఇబ్రహీం, సాదిక్, షేక్ సాదిక్, జాకీర్, ఖమర్, జుమ్మ తదితరులు ఉన్నారు.



## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో

- నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు



**జూలై 06 (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండల కేంద్రంలోని మక్కరాజపేట రోడ్డులో గల బాబు జగ్‌జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు, వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ.. దేశానికి బాబూ జగ్‌జీవన్ రామ్ చేసిన సేవలను, ఆయన అందించిన స్ఫూర్తిని కొనియాడారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు యాదగిరి, సోమ సత్యనారాయణ, స్థానిక నాయకులు, వార్డు సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ చెక్కు అందజేసిన మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నవీన్



**జూలై 06 (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండలం బి. కొండాపూర్ గ్రామం, పోటెల్ సిద్ధిరాములు కి, దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి చొరవతో సీఎంఆర్ఎఫ్ 19000 వేల రూపాయల చెక్కును శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వద్ద నవీన్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కోండి శ్రీనివాస్, ఎఎంసి డైరెక్టర్లు మొజామిల్, అన్నం ఆంజనేయులు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్,సీనియర్ నాయకులు బాస రాజ్,తదితరులు పాల్గొన్నారు

# పేదల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వ భరోసా

- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో 300 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
- లబ్ధిదారులకు రూ. 88 లక్షల మేరకు ఆర్థిక చేయూత
- చెక్కుల పంపిణీలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు నూతి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని, రాష్ట్ర మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ దయాకర్ రెడ్డి, నగర అధ్యక్షులు దీపక్ చౌదరి, తదితరులు



**సి కే న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్సలు పొందిన పేదల పక్షాన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా భరోసాగా నిలుస్తోందని కాంగ్రెస్ జిల్లా నాయకులు కొనియాడారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్) చెక్కులను సోమవారం ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు దీపక్ చౌదరి, తదితరులు హాజరై లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 300 మంది లబ్ధిదారులకు రూ. 88,78,600 మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల సంక్షేమానికి, అభ్యున్నతికి విశేష కృషి జరుగుతోందని అన్నారు. ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి గారు ఎంతో శ్రద్ధ చూపి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో.. ప్రజలకు ఆరోగ్య లబ్ధి చేకూరేలాగా ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. లబ్ధిదారులకు భోజన సదుపాయం సీఎంఆర్ఎఫ్ చెక్కులు పొందేందుకు వచ్చిన లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజన సదుపాయాన్ని ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి కల్పించారు. ఈ కార్యక్రమంలో..: కాంగ్రెస్ సీనియర్ నాయకులు వడ్డేబోయిన నర్సింహారావు, నాయకులు కొప్పుల చంద్రశేఖర్, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, సత్యనారాయణ రెడ్డి, నాయకులు కోసూరి శ్రీను, మల్లెల నాగేశ్వరరావు, ఓబీసీ రాష్ట్ర నేత హారికా నాయుడు, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు కొర్లపాటి అన్నపూర్ణ, శ్రీ కళా రెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ అనుబంధ నాయకులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేటి నుండి మూడు రోజులపాటు సిపిఐ రాజకీయ శిక్షణ తరగతులు.

- ప్రారంభించనున్న సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ.
- హాజరుకానున్న భద్రాద్రి, ఖమ్మం జిల్లాల 300 మంది ప్రతినిధులు.
- సిపిఐ శ్రేణులు శిక్షణా తరగతులను జయప్రదం చేయాలి.
- సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూలై 06,** భద్రాచలంలో నేటి నుండి మూడు రోజులు పాటు భద్రాచలం కేంద్రంగా సిపిఐ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా తెలిపారు. శిక్షణ తరగతుల ఏర్పాట్ల పర్యవేక్షణకు విచ్చేసిన ఆయన మాట్లాడుతూ సమకాలీన రాజకీయ అంశాలపై ప్రముఖులు ఇందులో విస్తృత బోధన చేయనున్నారని తెలిపారు. ఈ నెల 7, 8 తేదీల్లో గోదావరి కరకట్ట సమీపంలోని కమ్మ సత్రంలో, 09వ తేదీన రాఘవ నిలయం రెడ్ల సత్రం లో జరిగే శిక్షణా తరగతులతోనే పార్టీ సిద్ధాంత పరిపుష్టి, బలోపేతం సాధ్యమవుతుందన్నారు. ఈ ప్రతిష్టాత్మక శిక్షణా తరగతులలో ఇరు జిల్లాల నుంచి సుమారు 300 మంది సమితి సభ్యులకు శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. ఈ శిక్షణా తరగతులను సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ ప్రారంభించనున్నారని, ముఖ్య అతిథిగా సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్గొననున్నారని పేర్కొన్నారు. మూడు రోజుల పాటు సాగే ఈ తరగతులలో రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కె శ్రీనివాసరెడ్డి, ప్రొఫెసర్ యుగల్ రాయలు, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు మోహన్ రెడ్డి, సోమసుందర్, ఎస్ వేణుగోపాల్, చలసాని వెంకట రామారావు, భాగం హేమంతరావు, వి మల్లికార్జున్ రావులు పలు ముఖ్యమైన అంశాలపై శ్రేణులకు దిశానిర్దేశం చేస్తారన్నారు. పార్టీ బలోపేతానికి ఎంతో ఉపయోగపడే ఈ శిక్షణా తరగతులను సిపిఐ శ్రేణులు, సమితి సభ్యులు హాజరై విజయవంతం చేయాలని సాబీర్ పాషా పిలుపునిచ్చారు.

# యంగ్ తెలంగాణ ఫుట్‌బాల్ లీగ్ నిర్వహణకు కార్యాచరణ ప్రణాళికపై సమీక్ష సమావేశం



**సి కే న్యూస్ ప్రతినిధి హైదరాబాద్ :** తెలంగాణలో ఫుట్‌బాల్ క్రీడాభివృద్ధికి మరింత ఊతమివ్వడంతో పాటు యువ క్రీడాకారులకు మెరుగైన అవకాశాలు కల్పించే లక్ష్యంతో నిర్వహించనున్న యంగ్ తెలంగాణ ఫుట్‌బాల్ లీగ్ తదుపరి సీజన్‌కు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికపై తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ సోమవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించింది. హైదరాబాద్‌లో జరిగిన ఈ సమావేశంలో నగరంలోని సుమారు 20 ప్రైవేట్ ఫుట్‌బాల్ అకాడమీలు, క్లబ్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు. లీగ్ నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టడం, రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడం, ప్రతిభావంతులైన యువ ఫుట్‌బాలర్లను గుర్తించి ప్రోత్సహించడం, తెలంగాణలో సుస్థిర ఫుట్‌బాల్ వ్యవస్థను అభివృద్ధి చేయడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ ఏడాది జనవరి, జూన్ నెలల్లో అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య సహకారంతో స్కౌటింగ్ బృందాలను ఏర్పాటు చేసి యంగ్ తెలంగాణ ఫుట్‌బాల్ లీగ్‌కు రెండు పైలట్ ఎడిషన్‌లను విజయవంతంగా నిర్వహించిన విషయం తెలిసిందే. ఆ అనుభవాల ఆధారంగా ఈసారి బాలురు, బాలికల విభాగాల్లో వివిధ వయోపరిమితి కేటగిరీలలో పూర్తి స్థాయి లీగ్‌ను నిర్వహించేందుకు కార్యాచరణను రూపొందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ వైస్ చైర్‌పర్సన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డా. సోనిబాలా దేవి, ఐ ఎఫ్ ఎస్ , అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య టెక్నికల్ డైరెక్టర్ సయ్యద్ షబీర్ పాషా, భాగస్వామ్య సంస్థ స్పోర్ట్స్ ప్యాడాక్ వ్యవస్థాపకుడు పృథ్వి, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు, కోచ్‌లు, వివిధ ఫుట్‌బాల్ అకాడమీలు, క్లబ్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు. యువ ఫుట్‌బాలర్లకు నాణ్యమైన పోటీ వేదికను అందించడంతో పాటు రాష్ట్రంలో ఫుట్‌బాల్ క్రీడకు బలోపేతమైన పునాది వేయడంలో యంగ్ తెలంగాణ ఫుట్‌బాల్ లీగ్ కీలక పాత్ర పోషిస్తుందని సమావేశంలో అభిప్రాయపడినట్లు అధికారులు తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి.....



- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** ప్రజావాణిలో ప్రజలు సమర్పించే దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు సత్వరమే పరిశీలించి, పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు.

కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు సమర్పించిన ప్రతి దరఖాస్తును సానుకూల దృక్పథంతో పరిశీలించి, అర్హత ఉన్న వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఖమ్మం అర్బన్ మండలం 15వ డివిజన్‌కు చెందిన సయ్యద్ రహమత్ బీ తాను అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నానని, సొంత ఇంటి స్థలం కూడా లేదని, డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించగా, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ కు పంపిస్తూ, నిబంధనల మేరకు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

తిరుమలాయపాలెం మండలానికి చెందిన భానురేఖ టేకులపల్లి మహిళా ప్రాంగణంలో ఏఎన్ఎం కోర్సు పూర్తి చేసినప్పటికీ, ఏఎన్ఎం సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ విషయంలో అధికారులు స్పందించడం లేదని దరఖాస్తు సమర్పించగా, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారికి విచారించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

నేలకొండపల్లి మండలం రెవెన్యూ గ్రామానికి చెందిన లక్కం వెంకన్న, బక్కయ్య, శ్రీనివాస్ లు సర్వే నంబర్లు 993లో 23 గుంటలు, 616లో 15 గుంటలు, 1004లో 12 గుంటలు, 1005లో 12 గుంటల భూమి ఉందని, సాధా బైనామా కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ పాస్ పుస్తకాలు అందలేదని తెలపగా, సంబంధిత తహసీల్దార్‌కు పంపిస్తూ విచారించి నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన వంగర రమాదేవి తన కుమార్తెకు కళ్యాణలక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ మంజూరు కాలేదని తెలపగా సంబంధిత తహసీల్దార్‌కు పంపిస్తూ అర్హత మేరకు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, డిఆర్ఓ సిహెచ్ రామ్మూర్తి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

**సి కే న్యూస్** ఈరోజు గుడిహత్నూర్ మండల కేంద్రంలోని శివ కళ్యాణ మండపంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారత జనసంఘ్ వ్యవస్థాపకులు, గొప్ప జాతీయవాది, విద్యావేత్త, దేశ సమైక్యత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదిలాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్ మాట్లాడుతూ, డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ దేశభక్తికి, జాతీయ సమైక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. దేశం కోసం ఆయన చేసిన త్యాగాలు, చూపిన మార్గం ప్రతి భారతీయుడికి ఆదర్శమని అన్నారు. దేశ సమగ్రత, జాతీయవాద భావజాలం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.

ప్రతి బీజేపీ కార్యకర్త డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, దేశాభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కేంద్రే శివాజీ, జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్, మండల ప్రధాన



కార్యదర్శి చాటే సంబాజీ, బోడుగే జగన్, మాజీ ఎంపీపీ భరత్, మాజీ ఎంపిటిసి జాలీం, మాజీ ఉపసర్పంచ్ రమేష్ జాదవ్, బీజేపీ జిల్లా, మండల, మోర్చా నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ మండల విద్యాశాఖ అధికారిగా బి. శ్రీదేవి బాధ్యతల స్వీకరణ





**సీకే న్యూస్ జూన్ 6 సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:** ధర్మసాగర్ మండల విద్యాశాఖ అధికారిగా జెడ్పీ హైస్కూల్, పెద్దపెండ్యాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు బి. శ్రీదేవి ఈరోజు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా మండలంలోని వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ఉన్నత ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు హాజరై శ్రీమతి శ్రీదేవికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

నూతన బాధ్యతల్లో ఆమె సమర్థవంతమైన నాయకత్వాన్ని ప్రదర్శిస్తూ ధర్మసాగర్ మండల విద్యాభివృద్ధికి విశేష కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలల నాణ్యతను మరింత మెరుగుపరచాలని ఆకాంక్షిస్తూ ఆమెకు విజయవంతమైన పదవీకాలం కలగాలని అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో నిర్వహించబడింది.

# వేముల వారి వేడుకకు హాజరైన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

- బాసు హనుమంతు నాయుడు గారు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** ఈరోజు జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ పరిధిలోని ా== కన్వెన్షన్ హాల్ నందు జరిగిన సీడ్ ఆర్గనైజర్ బోయలగూడెం వీరయ్య శెట్టి గారి కుమార్తె, కుమారుడి ఓణీ ఃడ పుట్టు పంచ ల వేడుకకు హాజరై, చిన్నారులను ఆశీర్వదించారు....

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# బాధ్యతతో ప్రజలకు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి...

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- పదవి విరమణ పొందిన ఉద్యోగులను ఘనంగా సన్మానించిన జిల్లా కలెక్టర్
- జూన్ నెలలో పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగుల రిట్టైర్మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** ప్రభుత్వ ఉద్యోగం ఒక బాధ్యతతో కూడినదని, బాధ్యతతో ప్రజలకు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో జూన్ 30 నాటికి పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై ఉద్యోగుల సేవలను కొనియాడారు. ఇంటర్మీడియట్ విద్యాశాఖ పరిధిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, పెనుబల్లిలో ప్రిన్సిపాల్‌గా పనిచేసిన సయ్యద్ యూసుఫ్, రెవెన్యూ శాఖలో తహసీల్దార్‌గా పనిచేసిన ఎస్.వి. నారాయణమూర్తి, హౌసింగ్ శాఖలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేసిన పి. సాయిరాం రెడ్డి, పశుసంవర్ధక శాఖ పరిధిలో మధిర ఏరియా ఆసుపత్రిలో నర్సింగ్ సూపరింటెండెంట్‌గా పనిచేసిన ఎస్. చంద్ర భగీరథి దేవి, రెవెన్యూ శాఖలో గిర్దావర్‌గా పనిచేసిన అల్లం రవికుమార్, విద్యాశాఖలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేసిన షేక్ మదార్, ఇంటర్మీడియట్ విద్యాశాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన అయూబ్ ఖాన్, జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేసిన కె. వెంకన్న, గిరిజన సంక్షేమ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన షేక్ హసన్ పాషా, ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేసిన తేజావత్ పెంటయ్య, జిల్లా ఉపాధి కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ గా పనిచేసిన ఎం. సిద్దిక్ పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగం ఒక బాధ్యతతో కూడినదని, సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో అంకితభావంతో సేవలందించిన ప్రతి ఉద్యోగి అభినందనీయుడని అన్నారు. 30 నుంచి 40 సంవత్సరాల పాటు ప్రజా సేవలో నిర్విరామంగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగిగా బాధ్యతతో ప్రజలకు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండి పోతాయని పేర్కొన్నారు. పదవి విరమణ పొందిన ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి భవిష్యత్ జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో కొనసాగాలని కోరుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## చలో హైదరాబాద్ చాకలి ఎస్సీ సాధన సమితి

- జోగులాంబ గద్వాల్ జిల్లా చాకలి ఎస్సీ సాధన సమితి రజక సంఘం నాయకులు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** చలో హైదరాబాద్ చాకలి ఎస్సీ సాధన సమితి తొమ్మిదో వార్షికోత్సవ మహాసభకు 18 రాష్ట్రాలలో మూడు కేంద్ర పాలిత ప్రాంతాలలో రజకులు ఎస్సీ జాబిదాలో ఉన్నారు తెలంగాణ రాష్ట్రంలో కూడా రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని హైదరాబాదుకు బయలుదేరిన జోగులాంబ గద్వాల్ జిల్లా చాకలి ఎస్సీ సాధన సమితి రజక సంఘం నాయకులు

## ప్రార్థివదేహాలకు నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

- బాసు హనుమంతు నాయుడు గారు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని బసవన్న చౌక్ నందు భీంరెడ్డి మరియు మల్దకల్ మండలం దాసరపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త చిన్నబాయి హనుమంతు అనారోగ్యంతో మృతి చెందారు.... విషయం తెలుసుకొని వారి స్వగృహాలకి వెళ్లి, వారి యొక్క భౌతికకాయాలకు పూలమాల వేసి, నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు....
వీరి వెంట,డి.శేఖర్ నాయుడు,రంజిత్, అవని శ్రీ,ఇద్దుం గోవిందు,శ్రీరాములు, గోనుపాడు మాలిక్,నరసింహులు, గోవిందు, వీరేష్, తిమ్మప్ప, రాముదు,ఆంజనేయులు, హరి, కృష్ణ, మధు,రమేష్, సిద్దు,మరియు తదితరులు ఉన్నారు.....

## మణుగూరులో నూతన పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్

- ప్రజలకు మెరుగైన పోలీసు సేవలందించడమే లక్ష్యం -- డీజీపీ సి.వి. ఆనంద్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూలై 06,**జిల్లాలో శాంతిభద్రతలను మరింత పటిష్టం చేయడంతో పాటు ప్రజలకు ఆధునిక సౌకర్యాలతో కూడిన మెరుగైన పోలీసు సేవలు అందించాలనే లక్ష్యంతో మణుగూరులో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్‌ను తెలంగాణ రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రోహిత్ రాజు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, పోలీసు శాఖ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సీసీటీవీ మానిటరింగ్ సెల్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.
ఈ సందర్భంగా డీజీపీ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ సహకారంతో నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణం పూర్తయిందని, ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన పోలీసు సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులు, హక్కుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో నేరాల నియంత్రణతో పాటు అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతూ సమర్థవంతంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.
ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా పోలీసు సేవలను మరింత సమర్థవంతంగా అందించగలుగుతున్నామని డీజీపీ తెలిపారు. నేరాల నియంత్రణ, దర్యాప్తు, సీసీటీవీ నిఘా, సైబర్ నేరాల విచారణ వంటి అంశాల్లో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందన్నారు.
మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా సమాజాన్ని వినాశన దిశగా నడిపిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. భావితరాలను ఈ ప్రమాదం నుంచి కాపాడేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఇందులో భాగంగా ఈగల్ (జూూ+రాజు) వంటి ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేసి, కింది స్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు సమన్వయంతో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. సైబర్ నేరాలు, ట్రాఫిక్ రహదారి ప్రమాదాల నివారణపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా చేసే ముఠాలను తీవ్రవాదుల మాదిరిగానే పరిగణిస్తూ కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.
జిల్లా కలెక్టర్ అంకిత్ నూతన పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సీసీటీవీ మానిటరింగ్ సెల్‌ను ప్రారంభించి, పోలీస్ స్టేషన్‌లో కల్పించిన ఆధునిక మౌలిక సదుపాయాలను పరిశీలించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు సత్వర, పారదర్శక పోలీసు సేవలందించడంలో జిల్లా యంత్రాంగం పోలీసు శాఖతో సమన్వయంగా పనిచేస్తోందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా నేరాల నియంత్రణతో పాటు ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించేందుకు ఈ నూతన పోలీస్ స్టేషన్ దోహదపడుతుందని పేర్కొన్నారు.
అనంతరం డీజీపీ, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీతో కలిసి పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ప్రజలకు స్నేహపూర్వక, పారదర్శక, జవాబుదారీతనంతో కూడిన పోలీసు సేవలు అందించాలని పోలీసు అధికారులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సింగరేణి సంస్థ ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలి...

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- అందజేసిన ప్రతి ఎన్యూమరేషన్ ఫారాన్ని బీఎల్‌వోలు తిరిగి సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి
- పట్టణ ప్రాంతాల్లో ఎస్ఐఆర్ పనులు మరింత వేగవంతం చేయాలి

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :**స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు/ జిల్లా ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ కార్యక్రమ పురోగతిని సమీక్షించారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురం నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి వీడియో సమావేశంలో పాల్గొనగా, జిల్లా కలెక్టరేట్ నుండి మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ దాదాపు పూర్తయిందని, మేడ్చల్, హైదరాబాద్, రంగారెడ్డి వంటి పట్టణ ప్రాంతాల్లో పంపిణీ ఆశించిన స్థాయిలో లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారంలోగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఇళ్లకు వెళ్లిన సమయంలో తాళం వేసి ఉంటే వాటిని 'అబ్సెంట్'గా నమోదు చేయాలని, అవసరమైతే తర్వాత మరోసారి సందర్శించి ఫారాలను అందజేయాలని సూచించారు. అందజేసిన ప్రతి ఎన్యూమరేషన్ ఫారాన్ని బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) తిరిగి సేకరించి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా డిజిటలైజేషన్ ప్రక్రియను రాష్ట్ర వ్యాప్తంగా వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాన్ని ఎలా పూరించాలో వివరించడంలో ఇబ్బంది పడుతున్న బీఎల్‌వోలకు సూపర్‌వైజర్లు సహకరించాలని, ఎన్నికల నమోదు అధికారులు (ఈఆర్‌వోలు) సూపర్‌వైజర్ల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అవసరమైన చోట ఎక్స్పీరియన్స్ ఉన్న వాలంటీర్లను నియమించి బీఎల్‌వోలకు సహకారం అందించాలని తెలిపారు. పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలపై తప్పనిసరిగా ఓటర్ల సంతకాలు ఉండేలా చూడాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో ఎస్ఐఆర్ పనులను మరింత వేగవంతం చేసి నిర్దేశించిన గడువుల్లోగా పూర్తి చేయాలని, అదే సమయంలో పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియను కూడా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో 99.5 శాతం ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయిందని, ఇప్పటి వరకు 20.9 శాతం ఫారాల డిజిటలైజేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు. పనితీరు బలహీనంగా ఉన్న బూత్ లెవల్ అధికారులను (బీఎల్‌వోలు) గుర్తించి, వారికి సూపర్‌వైజర్లను సహాయంగా నియమించినట్లు తెలిపారు. ఓటర్లకు అవసరమైన మార్గదర్శకత్వం అందించేందుకు జిల్లాలోని అన్ని మండల రెవెన్యూ కార్యాలయాలు, జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేసినట్లు వివరించారు.ప్రస్తుతం ప్రతిరోజూ సుమారు 5 శాతం చొప్పున ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ జరుగుతోందని, ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అవసరమైన ఓటర్లకు సంబంధిత ధృవీకరణ పత్రాలు పొందేందుకు దరఖాస్తు చేసుకునేలా అధికారులు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఏ ఒక్క అర్హత కలిగిన ఓటరు కూడా తన ఓటు హక్కు కోల్పోకుండా అన్ని విధాలా చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి కలెక్టర్ వివరించారు .ఈ సమావేశంలో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## ర్యాలంపాడు భూనిర్వాసితుల ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం ...

- ఈ నెల 8 ర్యాలంపాడు ఆర్ అండ్ ఆర్ లో 50 ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభోత్సవానికి గృహ నిర్మాణ (హౌసింగ్) శాఖ మంత్రివర్యులు గారు రాక ....
- ర్యాలంపాడు ఆర్ అండ్ ఆర్ లోని నిర్మాణమైన ఇందిరమ్మ ఇళ్లు ను పరిశీలించిన ఎమ్మెల్యే గారు ....



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** ఈరోజు గద్వాల నియోజకవర్గంలోని ధరూర్ మండలం పరిధిలోని ర్యాలంపాడు ఆర్ అండ్ ఆర్ సెంటర్ భూ నిర్వాసితులు ప్రాంతం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తయింది సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ (హౌసింగ్ )శాఖ మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి గారు ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్నారు . సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారు నిర్మాణమైన ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించడం జరిగింది .

**ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ .....**

గద్వాల నియోజకవర్గంలో ధరూర్ మండల పరిధిలోని ర్యాలంపాడు
ఆర్‌డఆర్ సెంటర్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇప్పటికీ 256 మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగింది.
ఇప్పటికే మంజూరైన వాటిలో మొదటి విడతలు 50 ఇండ్లు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి . 200 ఇండ్లు నిర్మాణం 80 శాతం వరకు పనులు పూర్తి కావడం జరిగింది. త్వరలోనే పూర్తి స్థాయిలో ఆర్ అండ్ ఆర్ సెంటర్ నందు 100% ఇండ్లు నిర్మాణం కావడం జరుగుతుందని పేర్కొన్నారు.
అదేవిధంగా గ్రామంలో అన్ని మౌలిక సదుపాయాలను కల్పించారు గ్రామంలో నా వంతు కృషి చేస్తానని తెలిపారు.
భవిష్యత్తులో ఈ గ్రామానికి అభివృద్ధికి చేసి ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దే విధంగా నా నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అని తెలిపారు.
ఈనెల 8వ తేదీ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి గారి చేతుల మీద ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభోత్సవం జరుగును కాబట్టి ఇట్టి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని మనవి ..
ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, సర్పంచ్ వెంకట్రామిరెడ్డి , నాయకులు మైలగడ్డ చంద్రశేఖర్, చిట్టెం పురుషోత్తం రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాలలో ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రత్యేక చర్యలు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** గద్వాల పట్టణాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో బయోడిగ్రేడబుల్ కవర్ల తయారీ ప్రక్రియను పరిశీలించేందుకు శ్రీ అవని ఈకో-లైఫ్ ఫ్యాక్టరీని మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి జయలక్ష్మి నర్సింహులు యాదవ్ గారు, మున్సిపల్ కౌన్సిలర్లు మరియు ప్రజాప్రతినిధులతో కలిసి సందర్శించారు.
ఈ సందర్భంగా ఫ్యాక్టరీలో తయారవుతున్న పర్యావరణ హిత బయోడిగ్రేడబుల్ కవర్ల తయారీ విధానాన్ని పరిశీలించి, వాటి వినియోగం వల్ల ప్లాస్టిక్ కాలుష్యం తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.
చైర్‌పర్సన్ మాట్లాడుతూ, "గద్వాలలో సింగిల్-యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించి, ప్రతి ఒక్కరూ బయోడిగ్రేడబుల్ కవర్లనే ఉపయోగించాలి. ప్లాస్టిక్ రహిత గద్వాల నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు, ఫ్యాక్టరీ ప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణలో డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి.




రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,జూలై 06,**రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని, ఇందులో భాగంగా డిజిటైజేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, సంబంధిత అధికారులతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ జూన్ 25 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ప్రారంభించామని, ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ తుది దశకు చేరుకుందని తెలిపారు. పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను ఓటర్లు పూర్తి చేసి తిరిగి అందించిన వెంటనే సంబంధిత బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) యాప్‌లో డిజిటైజేషన్ చేపట్టాలని సూచించారు. ఎన్యుమరేషన్ ఫారాల్లో వివరాల నమోదుకు వాలంటీర్ల సేవలను వినియోగించుకుని ఓటర్లకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. డిజిటైజేషన్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. అనంతరం పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ చేపట్టి, ప్రతి పోలింగ్ కేంద్రంలో నిర్దేశిత పరిమితికి మించి ఓటర్లు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో తప్పుడు సమాచారం సమర్పించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిజిటైజేషన్ ప్రక్రియలో బూత్ స్థాయి అధికారులకు సూపర్వైజర్లు, వాలంటీర్లు పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, డిజిటైజేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్‌ను నిబంధనలకు అనుగుణంగా పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లతో నిరంతరం సమావేశాలు నిర్వహిస్తూ కార్యక్రమ పురోగతిని సమీక్షిస్తున్నామని, జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు .
ఈ సమావేశం లో సంబంధిత శాఖ ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నరేష్ ను సిఈఓ గా నియమించ వదు, ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన వైస్ చైర్మన్



**జూలై 06 (సీ కే న్యూస్) చేగుంట:**
చేగుంట మండలం లోని గల రెడ్డిపల్లి పీఏసీఎస్‌లో నరేష్‌ను సీఈఓగా నియమించవద్దంటూ వైస్ చైర్మన్ గోలి ఆంజనేయులు , డైరెక్టర్లు కొండి మల్లేశం, హరిశంకర్, మెదక్ కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. గతంలో నరేష్ రెడ్డిపల్లి పిఏసిఎస్ లో సీఈఓగా ఉన్నప్పుడు, అవకతవకలకు పాల్పడ్డాడని, రైతులకు అన్యాయం చేశాడని, రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాల అమలులో రైతులను మోసం చేశారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా సహకార శాఖ అధికారులను వారు కోరారు.ం

## ఆపదలో అండగా సీఎం రిలీఫ్ ఫండ్.. 110 మంది లబ్ధిదారులకు రూ.38.84 లక్షల చెక్కుల పంపిణీ

- పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం: డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి




**వనపర్తి, జూలై 6 (సీకే న్యూస్):**ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తోందని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో 110 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.38,84,200 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ, తీవ్రమైన అనారోగ్యంతో ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తోందన్నారు. ఇది కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాకుండా ప్రజల పట్ల ప్రభుత్వ బాధ్యత, భరోసాకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజలకు న్యాయం చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని, సంక్షేమం--అభివృద్ధి రెండింటినీ సమాన ప్రాధాన్యంతో ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. ప్రతి పేద కుటుంబం సంతోషంగా జీవించే తెలంగాణ నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్, మాజీ సోషల్ మీడియా కోఆర్డినేటర్లు దేవన్న యాదవ్, చంద్రశేఖర్, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సహదేవుడు, కౌన్సిలర్ పీతంబర్ నాయక్, గోపాల్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నరహరి, మాజీ మండల అధ్యక్షుడు నారాయణ, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అనిష్, పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు ఎత్తం చరణ్‌రాజ్, యూత్ కాంగ్రెస్ నాయకుడు గంగాధర్, సర్పంచులు మద్దిలేటి, కురుమన్నతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి యువకుడు భాగస్వామి కావాలి,సర్పంచ్, స్రవంతి సతీష్



**జూలై 06 (సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట గ్రామంలోని ప్రతి ఓటరికి ప్రత్యేక సమగ్ర సర్వే ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం చేపట్టిన చేగుంట పట్టణ సర్పంచ్ సంద్రగు స్రవంతి సతీష్, తెలిపారు. బిఎల్ వో రేణుక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నవీన్ తో,కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఎస్ఐఆర్ సంబంధించిన వివరాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఓటరు తన పేరు ఓటరు జాబితాలో సరిగా నమోదైందో లేదో, తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. అవసరమైతే నిర్ణీత గడువులోపు సవరణలు, మార్పులు చేసుకోవాలని కోరారు.ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజల్లో ఎలాంటి అపోహలు లేదా అనుమానాలు లేకుండా సరైన సమాచారం అందించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. అందుకే పట్టణం లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు మార్గనిర్దేశం చేస్తున్నామని తెలిపారు.ఈ ప్రక్రియలో ఓట ర్లకు అవసరమైన సహాయం గ్రామ పంచాయతీ కార్యాలయంలో అందుబాటులో ఉంటుందని, ఏవైనా సందేహాలు ఉంటే బీఎల్ ఓలు, బీఎల్ ఏలను,సంప్రదించి వెంటనే నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. ఓటు హక్కును పరిరక్షించుకోవాలంటే ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొని తమ ఓటరు వివరాలను ధృవీకరించుకోవాలని వారు కోరారు,

# నిందితులను వెంటనే అరెస్టు చెయ్యాలి

- నిర్లక్ష్యం వహించిన ఎస్సైనీ సస్పెండ్ చేయాలిలి
- ఉట్కూరి అశోక్ గౌడ్
- బిజెపి జిల్లా అధ్యక్షులు

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జులై 6.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ..పోచంపల్లి: పోచంపల్లి మండలానికి చెందిన వ్యవసాయదారుడు, బిజెపి నాయకులు, సురకంటి రంగారెడ్డి తండ్రి సురకంటి సాయి రెడ్డి పై జరిగిన డాడీనీ ఖండితీస్తూ.. వారికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ పోచంపల్లి పోలీస్ స్టేషన్ ముందు బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ గారి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ధర్నా మరియు పెద్దఎత్తున రాస్తారకు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ గారు మాట్లాడుతూ వెంటనే నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నిసార్లు కంప్లైంట్ చేసిన పోలీసులు రంగారెడ్డి కుటుంబ సభ్యులను పట్టించుకోకుండా చులకనగా చూసారని, నిందితులు యదేచ్ఛగా తిరుగుతున్న వారిని అరెస్టు చేయకుండా వారికి పోలీసులు మద్దతు తెలపడం ఏంటని ఆయన ప్రశ్నించారు. రంగారెడ్డి కి బెదిరింపులు వచ్చిన పట్టించుకోకపోవడం వారి నిర్లక్ష్య వైఖరి కి నిదర్శనం అన్నారు. గత రెండు మూడు రోజులుగా బిజెపి జిల్లా నాయకులు పలుసార్లు వచ్చిన ఎస్ఐ నిర్లక్ష్య వైఖరి వహించడం సబబు కాదన్నారు. నిందితులకు వత్తాసు పలుకుతున్న ఎస్సైని వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, కిసాన్ మోర్చా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ విజయ చందర్ రైస్ ఇండస్ట్రీస్ పై చర్యలు తీసుకోవాలి



కలెక్టర్ కు వినతి పత్రం ఇస్తున్న పరిసర ప్రాంత ప్రజలు

**గరిడేపల్లి సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండల సరిహద్దు గ్రామమైన రాయినిగూడెం, హుజూర్ నగర్ మండలాల సరిహద్దులో జాతీయ రహదారి 167కు ఆనుకొని నిర్మించబడిన శ్రీ విజయ్ చందర్ రైస్ ఇండస్ట్రీస్ నిబంధనలను సక్రమంగా పాటించకుండా, ఎటువంటి రక్షణ పద్ధతులను ఆచరించకుండా నడుపుతున్నారని కావున మిల్లు, యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ లో జరుగుతున్న ప్రజావాణిలో పలువురు మండల వాసులు ఫిర్యాదు చేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ జాతీయ రహదారి 167 ను ఆనుకొని ఉన్న శ్రీ విజయ్ చందర్ రైస్ ఇండస్ట్రీస్ యాజమాన్యం సరియగు నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో రోడ్డుపై వెళ్లే వాహనదారులు భయాందోళనలకు గురవుతున్నారన్నారు. పలు రకాల పనుల నిత్య ఆ మార్గం గుండా వెళ్లే క్రమంలో ఆ రైస్ మిల్ నుండి వెలువడే వరిపొట్టు, దుమ్ము, ధూళి కళ్ళల్లో పడడంతో చాలా ప్రమాదాలు సంభవించాయన్నారు. ఈ కారణం చేతనే గత సంవత్సరం జూన్ నెలలో ఓ మండల వాసి రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడిన సందర్భం ఉందన్నారు. అదేవిధంగా గడిచిన జూన్ నెలలో మిల్లు యాజమాన్యం నాణ్యత ప్రమాణాలు పాటించకుండా, ఎటువంటి జాగ్రత్తలు లేకుండా మిల్లు పై ఏర్పాటు చేసిన సుమారు 15 రేకులతో కూడిన ఇనుప కడ్డీలు జారీ వచ్చి రోడ్డు మీద ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఎన్. సైదయ్య పై పడడంతో ఆయనకు రెండు కాళ్లు విపరీతంగా విరిగి ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడన్నారు. ఇదే ఘటనలో మరో వ్యక్తికి కాలు విరగడంతో పాటు, ఇంకొకరి తలకు తీవ్ర గాయం అయిందన్నారు. అలాగే సుమారు 10 మందికి స్వల్ప గాయాలయ్యాయన్నారు. అలాగే మిల్లు వ్యర్థాలతో పక్కనున్న వాగు నీరు సైతం కలుషితమవుతుందన్నారు. ఇంత జరుగుతున్నా రెండేళ్లుగా మిల్లు నడుపుతున్న యాజమాన్యం కనీసం ప్రహరీ గోడ కూడా కట్టకపోవడం అత్యంత దారుణమన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మిల్లును పూర్తిస్థాయి పరిశీలనలు చేసి నిబంధనలు, సరియైన జాగ్రత్తలు పాటించని మిల్లు, దాని యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో మండల వాసులు జీ.ఎల్లయ్య, నన్నేసాబ్, పి.దాసు, రాము, బి.వీరయ్య, జీ.సైదులు, సత్యనారాయణ రెడ్డి, శేఖర్, రాంబాబు, రాజు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన త్రిపురం అంజన్ రెడ్డికి ఘన సన్మానం



**గరిడేపల్లి సికె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు.** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన శ్రీ త్రిపురం అంజన్ రెడ్డి ని వెలిదండ గ్రామ కాంగ్రెస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాల వేసి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి అంజన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని, ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మండలంలో మరింత బలోపేతం అవుతుందని ఆకాంక్షించారు. రెండోసారి మండల అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెలిదండ గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య , మలిదశ ఉద్యమకారుల జేఏసీ అధ్యక్షులు మేకల నాగేశ్వరరావు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్నగాని రామయ్య, వీసాల వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు జంగం కోటేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు చెన్నగాని జగన్, వార్డ్ సభ్యులు కామళ్ళ వెంకటి, దుగ్గి తిరపయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు ఓంకార్, కామళ్ళ దైర్నప్ప తదితరులు పాల్గొని అంజన్ రెడ్డి గారికి అభినందనలు తెలియజేశారు.

## యువకుడు మైనర్ బాలికపై అత్యాచారం,

- నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష
- రూ.1 లక్ష విక్టిమ్ కాంపెన్సేషన్ --
- ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

**జూలై 06 (సీ కే న్యూస్) చేగుంట:**ప్రేమ పేరుతో మైనర్ బాలికపై లైగిక దాడి, ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి పలుమార్లు లైంగిక దాడికి పాల్పడిన నిందితుడికి మెదక్ జిల్లా పోక్సో ప్రత్యేక న్యాయస్థానం 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, తెలిపారు.సోమవారం జిల్లా ఎస్పి మీడియా సమావేశంలో మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా క్రితం చేగుంట పట్టణనికి చెందిన ఆటో డ్రైవర్ రజాక్ (27) పదవ తరగతి చదువుతున్న మైనర్ బాలికను ప్రేమిస్తున్నానని వెంటపడుతూ, పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఆమెపై పలుమార్లు బలవంతంగా లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం మరో వివాహం చేసుకున్నప్పటికీ, ఆ విషయమై బాలిక ప్రశ్నించగా "నిన్ను కూడా పెళ్లి చేసుకుంటాను" అంటూ మభ్యపెట్టి, తన గురించి ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అప్పటి చేగుంట ఎస్ఐ కె. సుభాష్ పోక్సో చట్టం ఇతర సంబంధిత సెక్షన్ల కింద 2020 అక్టోబర్లో కేసు నమోదు చేశారు.

సోమవారం నాడు మెదక్ జిల్లా పోక్సో ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి ఆర్.ఎం. శుభవాలి తీర్పు ను ఇస్తూ నిందితుడుకి రజాక్‌కు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.5,000 జరిమానా విధించారు. అలాగే బాధితురాలికి రూ.1,00,000 విక్టిమ్ కాంపెన్సేషన్ అందజేయాలని ఆదేశించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.




## వివాహ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ టీం

- గ్రామ సర్పంచ్ లావూరి సుజాత రవి నాయక్



**దామరచర్ల సి కె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు :** దామరచర్ల మండల పరిధిలో ఉన్న వాచ్య తండా గ్రామంలో లావూరినరేష్ అఖిల దంపతుల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించినగ్రామ సర్పంచ్ లావూరి సుజాత రవి నాయక్ నూతన వధూవరులను ఆశీర్వదించి ఆ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొని ఆ కుటుంబ సభ్యులను ఆనందింప చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జానకి రాములు ఉప సర్పంచ్ సత్తి బిచ్చ వార్డ్ మెంబర్లు లావూరి రాగ్య జయరాం రవి నాయక్ పంచు నాయక్ పాండు నాయక్ బాబు నాయక్ శోభన్ బాబు సందీప్ నాయక్ దస్రు నాయక్ రామారావు నాయక్ రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# ట్రాక్టర్ చోరీ కేసులో నిందితుడు అరెస్టు

సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమందరాజు

**సూర్యాపేట జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు.** హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల చోటు చేసుకున్న ట్రాక్టర్ చోరీ కేసును పోలీసులు ఛేదించారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు.

సీఐ చరమంద రాజు తెలిపిన వివరాల ప్రకారం జూన్ 29న అమరవరం గ్రామంలోని కొప్పుల వాసిరెడ్డి ఇంటి ఆవరణలో నిలిపించిన జాన్డీర్ ట్రాక్టర్ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించుకుపోయారు. ఉదయాన్నే గమనించిన ట్రాక్టర్ యజమాని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధితుడు ఫిర్యాదు పై కేసు నమోదు చేసిన ఎస్ఐ చలికంటి నరేష్ దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా ట్రాక్టర్ ని మఠంపల్లి మండలం అవిరేణి కుంట సమీపంలో మట్టిలో దిగబడి ఉన్న ట్రాక్టర్ ని గుర్తించారు. సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తు చేస్తుండగా అదే గ్రామానికి చెందిన చిరంజీవి అనే వ్యక్తి ట్రాక్టర్ దొంగిలించినట్టు గుర్తించి ఇవాళ అతని ఇంటిలో అరెస్టు చేసి కోర్టులో రిమాండ్ చేస్తున్నట్టు సీఐ చరమంద రాజు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ చరమంద రాజు రైతులకు కొన్ని కీలక సూచనలు చేశారు. నాట్ల సమయం ఆసన్నమవడంతో దుక్కులు దున్ని పొలాల దగ్గరే ట్రాక్టర్ ఇంజన్, నాగళ్ళను వ్యవసాయ సంబంధిత పరికరాలను పొలంలోనే వదిలివేయకుండా భద్రపరుచుకోవాలని రైతులకు సూచించారు. మీడియా సమావేశంలో జానీ ,గోలి శంభయ్య పాల్గొన్నారు.



# గోదావరి ముంపు ప్రాంత ఆదివాసులకు శాశ్వత పునరావాసం కల్పించాలి.!





- "ప్రభుత్వాలు మారుతున్న అధికారులది మాత్రం పాతపాటే."
- "ప్రభుత్వం ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలి."
- "ములుగు జిల్లా కలెక్టర్‌కు తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం వినతి."

"వెంకటాపురం మండలం సి కె న్యూస్ ప్రతినిధి ఎండి.ముల్తాని."గోదావరి వరదల కారణంగా ఏటా ప్రాణభయంతో జీవనం సాగిస్తున్న ముంపు ప్రాంత ఆదివాసి కుటుంబాలకు శాశ్వత పునరావాసం కల్పించాలని తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం డిమాండ్ చేసింది. ప్రభుత్వం వెంటనే స్పందించి సురక్షిత ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను గుర్తించి ఇంటి స్థలాలు కేటాయించడంతో పాటు అర్హులైన ప్రతి ఆదివాసి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి నిర్మించాలని సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పూనెం రామచంద్రరావు కోరారు..

సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం పూనెం రామచంద్రరావు మాట్లాడుతూ వెంకటాపురం మండలం ఉప్పెడు--వీరాపురం గ్రామపంచాయతీ పరిధిలోని కోయబస్తగూడెం మరియు తూర్పన్నగూడెం గ్రామాల ఆదివాసి కుటుంబాలు దశాబ్దాలుగా గోదావరి వరదలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు.

ప్రతి వర్షాకాలంలో గోదావరి నీరు ఇళ్లలోకి చేరి కుటుంబాలు రాత్రింబవళ్లు భయాందోళనల మధ్య గడుపుతున్నాయని చెప్పారు. వరద నీటితో పాటు తేళ్లు, పాములు, విషపురుగులు ఇళ్లలోకి చేరడంతో చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక కుటుంబాలు రాత్రి వేళల్లో ఇళ్లను విడిచి ఎత్తైన ప్రాంతాల్లో ఆశ్రయం పొందాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు.

గతంలో పాలెం ప్రాజెక్టు గండి తెగిపోవడంతో ఈ గ్రామాలు రెండుసార్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ప్రజలు ఆస్తి, పంటలు, పశువులను కోల్పోయి తీవ్ర నష్టాన్ని చవిచూశారని గుర్తు చేశారు. అయినప్పటికీ ఇప్పటి వరకు శాశ్వత పునరావాసంపై ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోకపోవడం విచారకరమని అన్నారు.

రాజ్యాంగం కల్పించిన జీవన హక్కు, గృహ హక్కు ప్రతి ఆదివాసి కుటుంబానికీ సమానంగా వర్తిస్తాయని, ముంపు ప్రాంతాల్లో నివసిస్తున్న వారిని నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని పరిశీలించి, ముంపు ప్రభావిత కుటుంబాల పూర్తి వివరాలను సేకరించి, సురక్షిత ప్రాంతాల్లో ప్రభుత్వ భూమిని కేటాయించాలని కోరారు.

కోయబస్తగూడెం, తూర్పన్నగూడెం గ్రామాల ఆదివాసి కుటుంబాలకు ఇంటి స్థలాలు ఇవ్వడంతో పాటు ఇందిరమ్మ గృహ పథకం కింద శాశ్వత గృహాలు నిర్మించి ఇవ్వాలని, గ్రామాలకు రహదారి, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, ఆరోగ్య కేంద్రం వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వర్షాకాలం ఉధృతమయ్యేలోపు అధికారులు అత్యవసర చర్యలు చేపట్టి ఆదివాసుల ప్రాణ, ఆస్తులను కాపాడాలని కోరారు.

జిల్లా కలెక్టర్ సమస్యను సానుకూలంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కారం చూపాలని సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఉండం రామచంద్ర ప్రసాద్, పూనెం సాయిచరణ్, తూర్ప సూరిబాబు, తూర్ప రాజు, తూర్ప విజయ, తూర్ప ఆదిలక్ష్మి, మెచ్చ విజయ, తూర్ప విజయలక్ష్మి, గగ్గూరు నాగలక్ష్మి, కనితి అనసూర్య, కొట్టం పార్వతి, పురుష సావిత్రి, మొర్రం జానకిరామ్, జజ్జ రవి తదితరులు పాల్గొన్నారు..

# కొత్తగూడలో నూతన డిగ్రీ కళాశాల భవనాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క

**మహబూబాబాద్:::** పరిధిలోగల కొత్తగూడ మండలం పాకాల కొత్తగూడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరిధిలో నూతన డిగ్రీ కళాశాల భవనాన్ని మంత్రి డాక్టర్ సీతక్క ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మరియు కొత్తగూడ నూతన డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.లక్ష్మణ్ నాయక్ మరియు ఐటీడీఏ పీవో ఏటూరునాగారం శ్రీ లెనిన్ వత్సల్ టోప్పో మరియు మహబూబాబాద్ జిల్లా ఆర్డిఓ ఎల్ అలివేలు తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ సీతక్క గారు మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలకు దూరంగా ఉన్న గిరిజనులకు విద్యా అవకాశాలు కల్పించాలనే సదుద్దేశంతో ప్రభుత్వం విద్యార్థిని విద్యార్థుల అవసరార్థం పాకాల కొత్తగూడలో డిగ్రీ కళాశాలను ప్రభుత్వం ప్రారంభించినట్లు వివరించారు. కావున విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మరియు నూతన పాకాల కొత్తగూడ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ జిల్లా పరిధిలోగల కొత్తగూడ లో నూతన డిగ్రీ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుంచి అనగా 2026- 27 నుంచి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు, కావున ఈ ప్రాంత చుట్టుపక్కన విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.లక్ష్మణ్ నాయక్ తెలియజేశారు. అడ్మిషన్లకు సంబంధించిన వివిధ కోర్సుల వివరాలు

దీ.ూా. ( జుఅస్త్రశ్రీఅంష్ట్ర వీవఎఅబఎ)
దీ.ఏశీఎ ( ఏశీఎజూబ్వతీ ంఎఅవఅఎవ) జుఅస్త్రశ్రీఅంష్ట్ర ఎవఎఅబఎ
దీ.ూఏ.( ూఅటవ ంఎఅవఅఎవ )జుఅస్త్రశ్రీఅంష్ట్ర ఎవఎఅబఎ
దీ.ూఏ. (జూష్ట్రవంఅఝశ్రీ ంఎఅవఅఎవ) జుఅస్త్రశ్రీఅంష్ట్ర ఎవఎఅబఎ

పై నాలుగు కోర్సులలో ఒక్కొక్క కోర్సులో పరిమితమైన 60 సీట్లు మాత్రమే కలవని కళాశాల ప్రిన్సిపాల్ వివరించడం జరిగింది. ఏమైనా సందేహాలు ఉంటే మరిన్ని వివరాలకు ఈ నెంబర్కు సంప్రదించగలరు. 9908127796 ఎన్ సుదర్శన్ (జూనియర్ అసిస్టెంట్).

# విద్యారంగ సేవలకు గుర్తింపుగా అంబటి శాంతయ్యకు ఘన సన్మానం.




సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.నాలుగు దశాబ్దాలకు పైగా విద్యారంగంలో విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన నాగులవంచ గ్రామానికి చెందిన రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్యను సీపీఎం నాయకులు ఘనంగా సన్మానించారు. నాగులవంచలోని వీవీసీ కళ్యాణ మండపంలో నిర్వహించిన సీపీఎం శిక్షణా తరగతుల ముగింపు సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో క్రమశిక్షణ, విలువలు పెంపొందించడంలో అంబటి శాంతయ్య విశేష కృషి చేశారని కొనియాడారు. విద్యా సేవలను గుర్తించి సమాజం గౌరవించడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజానికి సేవలందించిన వ్యక్తులు యువతకు ఆదర్శంగా నిలుస్తారని అన్నారు.లి

ఈ కార్యక్రమంలో సీపీఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, డివిజన్ నాయకులు పాపినేని రామ నరసయ్య, సీఐటీయూ రాష్ట్ర నాయకులు కళ్యాణపు వెంకటేశ్వర్లు, సీపీఎం డివిజన్, మండల నాయకులతో పాటు తోటకూరి వెంకటనరసయ్య, ఆలస్యం రవి, రౌతు అప్పారావు, కందరబొయిన కొండలరావు, మేరా సాహెబ్, అన్నెగాని వీరబాబు, సామినేని అప్పారావు, కన్నెగాని కృష్ణ, అంబటి ఖాదర్, మర్రి శ్రీను, కంభం శ్రీను, హుస్సేన్ సాహెబ్, యరదేశి నరసింహారావు, లింగం సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పేద యువతి పెళ్లికి బాసటగా బీఆర్ఎస్ నాయకులు

వివాహ ఖర్చుల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సాయం.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని, జూలై 6:మండలంలోని లచ్చగూడెం గ్రామానికి చెందిన మడిపల్లి గురువులు మనుమరాలు శిరీష వివాహానికి బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ గురిజాల ఝాన్సీ, వైస్ ఎంపీపీ గురిజాల హనుమంతరావు దంపతులు ఆర్థిక సహాయం అందించారు.చిన్న వయస్సులోనే తల్లిదండ్రులను కోల్పోయిన శిరీష వివాహం త్వరలో జరగనున్న నేపథ్యంలో, పెండ్లి ఖర్చుల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. నిరుపేద కుటుంబాలకు తమ వంతు సహాయం అందించడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని వారు తెలిపారు.

# చింతకాని మండలంలో ధ్వంసమైన కల్వర్టుతో ప్రమాదకరంగా రహదారి -- వెంటనే మరమ్మతులు చేపట్టాలని ప్రజల డిమాండ్



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.

చింతకాని మండలం పందిళ్లపల్లి గ్రామ సమీపంలోని ప్రధాన రహదారిపై ఉన్న కల్వర్టు ధ్వంసమై ప్రమాదకరంగా మారింది. కల్వర్టు ఒకవైపు పూర్తిగా దెబ్బతినడంతో రహదారి అంచు కుంగిపోయి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రమాద స్థితిని గుర్తించడం కష్టంగా ఉండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారిపై ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో వాహనాలు, పాఠశాల బస్సులు, రైతులు, గ్రామస్తులు రాకపోకలు సాగిస్తుండటంతో వెంటనే భద్రతా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

ధ్వంసమైన కల్వర్టును పునర్నిర్మించి, రహదారికి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ప్రజలు సంబంధిత అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రమాదాలు జరగకముందే స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# గడువులోగా 'ఎస్ఐఆర్' ఎన్యుమరేషన్ పూర్తి చేయాలి:రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి




సి కె న్యూస్ ప్రతినిధి రాష్ట్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను గడువులోగా, అత్యంత వేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎన్యుమరేషన్ ఫారాలపంపిణీ, డేటా డిజిటలైజేషన్ పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో బూత్ లెవెల్ అధికారులు మాత్రమే నిబంధనల ప్రకారం ఇంటింటికీ వెళ్లి ఈ ఫారాలను పంపిణీ చేయాలని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల ప్రతినిధులకు గానీ, ఇతర వ్యక్తులకు గానీ ఫారాలు పంపిణీ చేసే అధికారం లేదని తేల్చి చెప్పారు. ప్రజల్లో ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన పెంచేందుకు మీడియా, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రజల సందేహాలను నివృత్తి చేయడానికి తక్షణమే అదనపు హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేయాలని సూచించారు.

జిల్లా కలెక్టరేట్ లోని విసి హాల్ నుండి జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ,.. జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ ఇప్పటికే విజయవంతంగా పూర్తయిందని వెల్లడించారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియను సజావుగా సాగిస్తున్నామని, ఫారాల డిజిటలైజేషన్‌ను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే జిల్లాలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిరంతరం సమన్వయ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ చిత్రు, డిఆర్ఓ స్రవంతి, ఆర్డీఓ జగదీశ్వర్ రావ్, జిల్లా ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు నలంద ప్రియా, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



సి కె న్యూస్ ప్రతినిధి సోమవారం బాబు జగ్జివన్ రామ్ వర్ధంతి సందర్భంగా జగ్జివన్ చౌక్ లోని ఆయన విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఆదిలాబాదు పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, మునిసిపల్ చైర్ పర్సన్ అనూష, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఎస్సీ అభివృద్ధి అధికారి సునీత, ఈడి ఎస్సీ కార్పొరేషన్ మనోహర్, కుల సంఘాల నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు.

# జగ్జీవన్ చౌక్ వద్ద నిబంధనలకు విరుద్ధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన 18 మందిపై కేసు నమోదు



- ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వారితో పాటు ఫ్లెక్స్ షాపు యజమానులపైనా కేసులు నమోదు
- ప్రజల భద్రతకు భంగం కలిగించే చర్యలపై కఠిన చర్యలు
- ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి

సి కె న్యూస్ ప్రతినిధి ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లా పోలీస్ శాఖ, మున్సిపల్ శాఖ జారీ చేసిన నిబంధనలను అతిక్రమించి ఆదిలాబాద్ పట్టణంలోని జగ్జీవన్ చౌక్ ప్రధాన కూడలి వద్ద అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన 18 మందిపై ఆదిలాబాద్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి తెలిపారు.

ఈ కేసులో నిందితులుగా రాజు, రోహిత్ షిండే, మహంకాళి అజయ్, యానం నర్సింగరావు, ఫిరంగి మల్లేష్, సోమ ప్రశాంత్, భూపేందర్, రాజు, శ్రీకాంత్ రెడ్డి, సురేందర్, నరేష్, శరత్, గణేష్, శ్రీను, ఇంతియాజ్‌లతో పాటు ఫ్లెక్సీలను తయారు చేసి ఏర్పాటు చేసిన వాసవి ఫ్లెక్స్ యజమాని నాగరాజ్, ఎస్ఆర్డీ ఫ్లెక్స్ యజమాని, సునీల్ ఫ్లెక్స్ యజమాని సునీల్‌లపై కూడా కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ ఫ్లెక్సీ ల వల్ల ప్రమాదాలు సంభవిస్తే ప్రమాదాలకు సంబంధించిన కేసులలో సైతం వీరిని నిందితులుగా ఉంచబడుతుందని తెలిపారు.

ప్రధాన కూడళ్లలో నిబంధనలకు విరుద్ధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వల్ల రోడ్డు విజిబిలిటీ తగ్గి ట్రాఫిక్ సంకేతాలు స్పష్టంగా కనిపించక ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడుతుందని తెలిపారు. అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసే వారితో పాటు వాటిని తయారు చేసి ఏర్పాటు చేసే ఫ్లెక్స్ షాపు యజమానులపైనా చట్టప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి హెచ్చరించారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యానికి తావులేదు

- ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలి
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



సి కె న్యూస్ ప్రతినిధి ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. ప్రజావాణి పోర్టల్‌లో నమోదయ్యే ప్రతి ఫిర్యాదును నిర్దేశిత గడువులోగా పరిష్కరించడం అధికారుల ప్రథమ బాధ్యత అని ఆయన అన్నారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులను కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సామాజిక భద్రతా పెన్షన్లు, ఉపాధి హామీ పథకం, భూభారతి సమస్యలు తదితర అంశాలకు సంబంధించిన మొత్తం 94 ఫిరా్యదులు అందాయని తెలిపారు. ప్రతి అర్జీపై సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి, సమన్వయంతో చర్యలు తీసుకుని సమస్యలకు పరిష్కారం చూపాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదును 30 రోజుల్లోగా పరిష్కరించాలని, మండల స్థాయిలో ఎంపీడీవోలు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ నిర్వహించి, తీసుకున్న చర్యల వివరాలను సకాలంలో ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు.

ఒకే సమస్యపై పదేపదే ఫిర్యాదులు రాకుండా శాశ్వత పరిష్కారాలపై దృష్టి సారించాలని, అప్పీల్ కేసులను రెండు నుంచి మూడు రోజుల్లోనే పరిష్కరించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, ఆర్.ఎస్. చిత్రు, డీఆర్ఓ స్రవంతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రైల్వే కాలనీ ముమ్మరంగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియ.

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలం రైల్వే కాలనీ ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ూ×=) కార్యక్రమాన్ని మండల దీతీం పార్టీ యువజన నాయకుడు కోపూరి నవీన్ దీూా ఉపేందర్ లి ఓటర్ మ్యాపింగ్, కొత్త ఓటర్ల నమోదు, వివరాల సవరణ ప్రక్రియను పరిశీలించి, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా అధికారులు, బీఎల్ఓలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, బీఎల్ఓలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



